RNI-TELTEL/2017/72695

4 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :150

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

ఇజ్రాయెల్ నుంచి భారత్ కు 'స్పైక్' మిస్సైళ్లు...

## ఎక్కడ దాగినా వెంటాడతాయి!

స్పైక్ క్షిపణులు ప్రధానంగా యాంటీ టాంక్ క్షిపణులు

గగనతలం నుంచి భూతలంపైకి ప్రయోగించే మిస్సైళ్లు

పర్వతాల చాటు నక్కి దాడులు చేసే శత్రువుల పనిబట్టే భీకర అస్త్రాలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** శత్రువులు ఎత్తయిన పర్వతాల మాటున దాగి, యుద్ధ టాంకులతో భారత్ పై దాడులు చేయడం ఇక కుదరదు! శత్రువులు ఎక్కడ దాగినా వెతికి మరీ మట్టుబెట్టే ఇజ్రాయెల్ తయారీ స్పైక్ క్షిపణులు ఇప్పుడు భారత్ అమ్ములపొదిలో చేరాయి. ఇజ్రాయెల్ తన అత్యాధునిక స్పైక్ ఎన్ఎల్ఓఎస్ (నాన్ లైన్ ఆఫ్ సైట్) మిస్సైళ్లను భారత వాయుసేనకు అందించింది.



వివరాలు 2లో..

కేసీఆర్ గారూ! అలా చేసి

## పిట్టలదొరను కాదని నిరూపించుకోండి



- తెలంగాణలో దొరగారికి ఎన్నికల ముందు హామీలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా
- రైతుల ఓట్లు అడగలేక రుణమాఫీ అంటూ నక్క వినయమని విమర్శ
- నాలుగున్నరేళ్లుగా తెలంగాణ సొమ్మంతా దోచుకోవడం, దాచుకోవడానికే సరిపోయిందని ఆరోపణ
- జనాలకు మద్యం తాగించి ఆ సొమ్ముతో రుణమాఫీ చేస్తాడట అని నిప్పులు
- దళిత బంధు, ఫైనార్టీ బంధును అమలు చేయాలని సూచన

వివరాలు 2లో..

నియోపోలిస్ ఫేజ్-2లో ప్లాట్ నెంబర్ 6, 7 , 8 , 9లలో వేలం

ప్లాట్ నెంబర్ 10లో ఏకంగా రూ.100 కోట్లు దాటిన ఎకరం భూమి ధర

కొనుగోలు చేసింది సెల్వన్ కంపెనీ

ఈ-వేలం ద్వారా వచ్చిన రూ.1,532 కోట్ల ఆదాయం





# హైదరాబాద్ చరిత్రలో రికార్డ్...

## కోకాపేటలో ఎకరం రూ.100 కోట్లు..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కోకాపేటలో ఎకరా భూమి రూ.100 కోట్లకు పైగా పలికింది. ఇక్కడి నియోపోలిస్ ఫేజ్-2లో ప్లాట్ నెంబర్ 6, 7 , 8 , 9లను హెచ్ఎండీఏ వేలం వేసింది. ఈ వేలంలో భూముల ధర హైదరాబాద్ చరిత్రలోనే సరికొత్త రికార్డును నమోదు చేసింది. ప్లాట్ నెంబర్ 10లో ఎకరా భూమి ధర ఏకంగా రూ.100.25 కోట్లు పలికింది. హెచ్ఎండీఏ ఎకరం భూమికి రూ.35 కోట్లుగా బిడ్డింగ్ ప్రారంభ ధరను నిర్ణయించింది. అయితే ఈ వేలంలో రియల్ ఎస్టేట్ సంస్థలు పోటాపోటీగా పాల్గొన్నాయి. దీంతో చరిత్రలోనే అత్యధిక ధర నమోదయింది. ప్లాట్ నెంబర్ 10లో 3.6 ఎకరాలు ఉండగా, ఈ-వేలం ద్వారా రూ.360 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఈ భూమిని కొనుగోలు చేసింది సెల్వన్

వివరాలు 2లో..





బండి సంజయ్‌ని కలిసిన చీకోటి ప్రవీణ్..

## త్వరలో బీజేపీలోకి..?

- రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వాలని ప్రయత్నిస్తున్న చీకోటి ప్రవీణ్
- ఢిల్లీలో బండి సంజయ్, డీకే అరుణతో భేటీ
- బీజేపీలో చేరేందుకే కలుస్తున్నారంటూ చర్చ

వివరాలు 2లో..



## బీజేపీ ఈవీఎం హ్యాకింగ్ ప్రయత్నాలపై ఆధారాలున్నాయి

- I.N.D.I.A. గెలిచాక దేశాన్ని కాపాడుతుందన్న బెంగాల్ సీఎం
- మతపర ఉద్రిక్తత, నిరుద్యోగం నుండి ప్రతిపక్ష కూటమి కాపాడుతుందని వ్యాఖ్య
- బీజేపీ హ్యాకింగ్‌పై మరిన్ని ఆధారాల సేకరణ కోసం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడి

వివరాలు 2లో..



## ఓట్లు, అధికారం కోసం పొత్తు పెట్టుకోవడం కాదు

ఢిల్లీ పాలనాధికారాల నియంత్రణ బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్ర హోంమంత్రి విమర్శలు

ప్రతిపక్షాలు కూటమి గురించి కాకుండా ఢిల్లీ గురించి ఆలోచించాలని హితవు

ఢిల్లీకి రాష్ట్ర హోదాను అంబేద్కర్, నెహ్రూ వ్యతిరేకించారన్న అమిత్ షా

కూటమిలో ఉన్నారనే కారణంతో ఢిల్లీలో జరుగుతున్న అవినీతికి మద్దతు పలకవద్దని సూచన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఓట్లు, అధికారం కోసం పొత్తులు పె ట్టుకోవద్దని, ప్రజలకు మంచి చేయడానికి పె ట్టుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. విపక్షాలు ఎన్ని కూటము లు కట్టినా వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీయే విజయం సాధిస్తుందన్నారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఢిల్లీ పాలనాధికారాల నియంత్రణ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాలు కూటమి గురించి కాకుండా ఢిల్లీ గురించి ఆలోచించాలని హితవు పలికారు. దేశ భవిష్యత్తు కోసం చేసే చట్టాలను వ్యతిరేకిస్తారా?

వివరాలు 2లో..

కాంగ్రెస్‌లో చేరిన జూపల్లి..

## కండువా కప్పిన ఖర్గే

- జూపల్లితోపాటు కాంగ్రెస్‌లో చేరిన కూచుకుళ్ల, మెగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి
- పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన జూపల్లి చేరిక
- హాజరైన రేవంత్, ఉత్తమ్‌కుమార్, కేసీ వేణుగోపాల్ తదితరులు

వివరాలు 2లో..



యూనివర్సిటీలలో రెగ్యులర్ సిబ్బంది

## నియామకానికి సీఎం గ్రీన్ సిగ్నల్



విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకుల నియామకాలపై సీఎం వైయస్.జగన్ సమీక్ష

3295 పోస్టుల భర్తీకి సీఎం ఆమోదం

వివరాలు 2లో..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీలలో పూర్తి స్థాయి రెగ్యులర్ సిబ్బంది నియామకానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆమోదం తెలిపారు. యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో భారీ రిక్రూట్‌మెంట్‌కు

## మూడు రోజుల పాటు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



- బీఏసీకి మజ్లిస్ నుండి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరు
- కాంగ్రెస్ నుండి మల్లు భట్టి విక్రమార్క
- సమావేశాలు 20 రోజులు నిర్వహించాలని కోరిన మల్లు భట్టి

వివరాలు 2లో..



వరద నష్టంపై కేంద్రానికి

## నివేదిక ఇచ్చాం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితుల వివరాల్ని కేంద్రా బృందాలకు ఇచ్చినట్లు బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. ఆగస్టు 3న ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ.. వరదల్లో రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో రైతులు పంటలు నష్టపోయారని.. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు పరిహారం ఇవ్వట్లేదని ఆయన ఆరోపించారు. ఏడుగురు సభ్యులతో కలిగిన బృందం రాష్ట్రానికి వచ్చినట్లు

వివరాలు 2లో..

## అమరావతి ఆర్-5 జోన్ లో ఇళ్ల నిర్మాణం ఆపేయండి

మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ హైకోర్టు బెంచ్

రాజధాని రైతుల పిటిషన్ల విచారణలో భాగంగా ఆదేశాలు

జగనన్న కాలనీల పేరుతో పేదలకు ఇళ్ల పట్టాలను అందించిన ప్రభుత్వం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాజధానేతర ప్రాంత వాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్-5 జోన్ లో నిర్మాణాలను ఆపేయాలం టూ ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిర్మాణ పనులపై స్టే విధిస్తూ త్రిసభ్య ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. ఈమేరకు ఆర్-5 జోన్ లో ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలంటూ దాఖలైన పిటిషన్ లను విచారిస్తున్న

వివరాలు 2లో..

## యూనివర్సిటీలలో రెగ్యులర్ సిబ్బంది

# నియామకానికి సీఎం గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి
సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. 3295 పోస్టుల భర్తీకి సీఎం ఆమోదం తెలిపారు. నవంబరు 15 నాటికి నియామక ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా పోస్టుల భర్తీ చేయాలని, ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

యూనివర్సిటీల్లో 2635 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లుతో పాటు, ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టుల భర్తీ.

ఇప్పటికే వైద్యఆరోగ్యశాఖలో దాదాపు 51వేల పోస్టుల భర్తీ చేసిన ప్రభుత్వం.ఉన్నత విద్యాశాఖలో అత్యున్నత ప్రమాణాల కల్పనలో భాగంగా ఇప్పటికే ప్రపంచస్థాయి కరిక్యులమ్ ఏర్పాటు దిశగా సన్నాహాలు.

**ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ ఏమన్నారంటే..:**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో మొత్తం ఖాళీలు భర్తీ చేయాలని అధికారులకు ఆదేశం.

ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో 51వేల పోస్టుల భర్తీ చేశాం.

విశ్వవిద్యాలయాల్లో కూడా పూర్తి స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాల్సిందేనన్న సీఎం.

యూనివర్సిటీలలో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే... పూర్తి స్థాయిలో రెగ్యులర్ పోస్టుల భర్తీ చేయాల్సిందేనని స్పష్టం చేసిన సీఎం.యూనివర్సిటీల్లో మొత్తం 2635 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడానికి సీఎం ఆమోదం.

అదే విధంగా ట్రిపుల్ ఐటీలలో మరో 660 (లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు) పోస్టుల భర్తీకి అధికారుల ప్రతిపాదన.

వాటిని కూడా ఈ రిక్రూట్‌మెంట్‌లోనే భర్తీ చేయాలని ఆదేశించిన సీఎం.

మొత్తం 3295 పోస్టులు భర్తీకి గ్రీన్ సిగ్నల్.

నిర్దేశించిన ప్రమాణాలతో అభ్యర్థులు కచ్చితంగా క్వాలిఫై కావాలి.

నూటికి నూరుశాతం మెరిట్ ఉండాలి.

అదే విధంగా ఇప్పటికే కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వారికి సంవత్సరానికి 1 మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు వెయిటేజ్ ఇవ్వాలని ప్రతిపాదించిన అధికారులు.

ఇంటర్వ్యూ టైంలో ఈ వెయిటేజ్ ఇవ్వాలని నిర్ణయం.

పిల్లలు యూనివర్సిటీల నుంచి క్వాలిటీ ఎడ్యుకేషన్‌తో బయటకు రావాలంటే బోధనా సిబ్బంది నియామకాలు, అర్హత ప్రమాణాలు కచ్చితంగా నాణ్యతగా ఉండాలన్న సీఎం.

1.30 లక్షల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నియామకాలను ఎలాంటి లోపాలు లేకుండా సకాలంలో నిర్వహించామన్న సీఎం.

అదే తరహాలో యూనివర్సిటీల అధ్యాపకుల నియామకాల ప్రక్రియలోనూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా... త్వరితగతిన చేపట్టాలన్న సీఎం.

యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీపై షెడ్యూల్, పరీక్షా విధానంపై సీఎంకు వివరాలందించిన అధికారులు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయనున్నట్టు తెలిపిన అధికారులు.

విశ్వవిద్యాలయాల్లో పోస్టుల భర్తీకి సంబంధించిన షెడ్యూల్.

23 ఆగష్టున యూనివర్సిటీల్లో 3295 అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్.

సెప్టెంబరు 3,4 వారాల్లో పరీక్షలు నిర్వహించనున్న ఏపీపీఎస్సీ.

ఆన్‌లైన్‌లో పరీక్షా విధానం.

10 అక్టోబరు కల్లా పరీక్షా ఫలితాలు విడుదల.

రిటన్ టెస్ట్ ఫలితాలు విడుదల అనంతరం నెల రోజుల్లో ఇంటర్వ్యూలు నిర్వహణకు నిర్ణయం.

నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూల సహా నియామక ప్రక్రియ పూర్తి.

అదే రోజు అన్ని ఎంపికైన అభ్యర్థుల జాబితాను డిస్‌ప్లే చేయనున్న యూనివర్సిటీలు.

# కేసీఆర్ గారూ! అలా చేసి పిట్టలదొరను కాదని నిరూపించుకోండి

**హైదరాబాద్** :సాధారణంగా ముఖ్యమంత్రులు అందరూ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తాము ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని, కానీ తెలంగాణలో మాత్రం దొరగారికి ఎన్నికల ముందు హామీలు గుర్తుకు వస్తాయని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం విమర్శించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా అనుసంధాన వేదిక ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టారు. నాలుగేళ్ల పాటు కుంభకరుణుడిలా మొద్దు నిద్రపోయిన సీఎం ఓట్ల కోసం అటక మీద దాచిన మేనిఫెస్టోను తిరగేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు మళ్లీ రైతులను ఓట్లు అడిగే ముఖం లేక రుణమాఫీ అంటూ నక్క వినయం ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీకి కేసీఆర్ వద్ద చిల్లిగవ్వ లేదన్నారు. బీఆర్ఎస్ బంధిపోట్లకు నాలుగున్నరేళ్లుగా తెలంగాణ సొమ్మంతా దోచుకోవడం, దాచుకోవడానికే సరిపోయిందని, ఇక మేనిఫెస్టోలో హామీలు నెరవేర్చడానికి డబ్బులు ఎక్కడి నుండి వస్తాయని ప్రశ్నించారు. రుణమాఫీకి డబ్బుల్లేక నవంబర్‌లో రావాల్సిన మద్యం టెండర్లను మూడు నెలల ముందుకు తీసుకు వచ్చాడన్నారు. జనాలకు మద్యం తాగించి... ఆ వచ్చిన సొమ్ముతో రుణమాఫీ చేస్తాడట అని నిప్పులు చెరిగారు. సిగ్గుందా ముఖ్యమంత్రి గారు? ధరలు పెంచి, పన్నులు పెంచి ప్రజల రక్తం తాగడం చాలదని, మద్యం తాగించి, మహిళల మంగళసూత్రాలు తెంపి, జనాలను మద్యానికి బానిస చేసి ఓట్లు దండుకోవడమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంలోనూ రాష్ట్రం ఆర్థికంగా దూసుకెళ్లిందని, నిధుల కొరత లేదని ఇన్నాళ్లూ గప్పాలు కొట్టిన దొర, ఇప్పుడు రుణమాఫీ చేయడానికి కరోనా అడ్డు తగిలిందట అని నిప్పులు చెరిగారు. ఇవి చాలదన్నట్లు ఔటర్ రింగ్ రోడ్డును అతి తక్కువ ధరకు రూ.7 వేల కోట్లకే లీజుకు ఇచ్చారన్నారు. ప్రభుత్వ భూములను యథేచ్ఛగా అమ్ముకుంటున్నా రని, ఎన్నికల కోసం ప్రణాళికతో డబ్బును పోగు చేసుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఏం చేసినా ఎన్నికల కోసమే చేస్తాడనే మాటను నిలబెట్టుకున్నాడన్నారు. ఈ పిట్టల దొర ముచ్చెట సొంత పార్టీ ఎమ్మెల్యేలూ నమ్మరన్నారు. ఓట్ల కోసమైనా ఇచ్చిన హామీలు గుర్తు చేసుకుంటున్న దొర గారు.. అదే చేతితో డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు, చట్ట సభల్లో బీసీలకు 33 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సూచించారు. నిలిచిపోయిన దళిత బంధును, మైనార్టీ బంధును అమలు చేయాలన్నారు. బీసీల్లోని అన్ని కులాలకు బీసీ బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందే రెండు దఫాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి, మీరు పిట్టల దొర కాదని నిరూపించుకోవాలని హితవు పలికారు.

# వరద నష్టంపై కేంద్రానికి నివేదిక ఇచ్చాం

- మొదటి పేజి తరువాయి
చెప్పారు. 5 జిల్లో 3 రోజుల పాటు పర్యటించినట్లు తెలిపారు. ఆగస్టు 4న కేంద్ర హెూం మంత్రి రాష్ట్రంలోని వరద పీడిత ప్రాంతాల నివేదిక ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వరదల్లో నష్టపోయిన వారికి త్వరగా సాయమందిచాలని కోరినట్లు రఘునందన్ తెలిపారు.

**సర్కార్ నిర్లక్ష్యం కారణంగానే 41 మంది మృతి..**
**: ఈటల రాజేందర్**

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే భారీ వర్షాల వల్ల 41 మంది మృతి చెందారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. పంటలు, ఇళ్లు మునిగిన వారికి నష్టపరిహారం ఇవ్వడంపై ప్రభుత్వం స్పందిచట్లేదని ఆయన అన్నారు. వరద మిగిల్చిన నష్టంపై కేంద్రానికి తాను నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

### ఇజ్రాయెల్ నుంచి భారత్ కు 'స్పైక్' మిస్సైళ్లు...

## ఎక్కడ దాగినా వెంటాడతాయి!

- మొదటి పేజి తరువాయి
ఇవి ప్రధానంగా యాంటీ టాంక్ మిస్సైళ్లు. గగనతలం నుంచి భూతలంపై ఉన్న లక్ష్యాల పైకి వీటిని ప్రయోగిస్తారు. 30 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను గురితప్పకుండా ఛేదిస్తాయి. త్వరలోనే ఈ ఇజ్రాయెల్ క్షిపణులను భారత రక్షణ శాఖ ప్రయోగాత్మకంగా పరిశీలించనుంది. అనంతరం వాటిని భారత వాయుసేనకు అప్పగిస్తారు. ఈ స్పైక్ క్షిపణులను రష్యా తయారీ ఎంఐ-17వీ5 హెలికాప్టర్లకు అమర్చనున్నారు. రెండేళ్ల కిందట చైనా వాస్తవాధీన రేఖ వెంబడి భారీగా యుద్ధ ట్యాంకులను మోహరించింది. దాంతో చైనాను నిలువరించాలంటే స్పైక్ క్షిపణులు తప్పనిసరి అని భారత వాయుసేన ఆ సమయంలోనే నిర్ణయించుకుంది. కాగా, ఇజ్రాయెల్ ఈ క్షిపణులను పరిమిత సంఖ్యలోనే అందించగా, వీటిని పెద్ద సంఖ్యలో భారత్ లోనే మేకిన్ ఇండియా ప్రాతిపదికన తయారు చేసే అవకాశాలున్నాయి.

## తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వ కుంట్ల తారకరామారావు జర్నలిస్ట్ ల పక్షపాతి

**కోదాడ** : తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వ కుంట్ల తారకరామారావు జర్నలిస్ట్ ల పక్షపాతి అని ఖ మంత్రి కల్వ కుంట్ల తారకరామారావు జర్నలిస్ట్ ల పక్షపాతి అని సూర్యాపేటజిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ లో టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర కార్యాలయానికి 2వేల చదరపు గజాల స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు జారి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ,మంత్రి కేటీఆర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ స్థలం కేటాయింపు కోసం కృషి చేసిన యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ , సలహాదారులు క్రాంతి కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజారే లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉప్పల్ భగాయత్ లో టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర కార్యాలయానికి 2వేల చదరపు గజాల స్థలం కేటాయిస్తూ ఉత్తర్వులు జారి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ,మంత్రి కేటీఆర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ స్థలం కేటాయింపు కోసం కృషి చేసిన యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ , సలహాదారులు క్రాంతి కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజారే లకు ధన్యవాదాలు తెలిపారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం...

### మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్...



**అనంతగిరి :** అనంతగిరి మండలం %చీ=% చౌరస్తాలో కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం కేసీఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్ మాట్లాడుతు కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని అదేశించి ప్రభుత్వం మీద ఆర్థిక భారం ఉన్న కూడ రైతుల మీద ఉన్న అభిమానాన్ని చాటుకొని తక్షణంగా 19000వేల కోట్లను విడుదల చేసి రైతుబందు తరహాలో ఈరోజు నుండి సెప్టెంబర్ 2వ వరోలోపు రైతులకు సంబంధించిన లక్ష రూపాయల రుణాలు ఉన్నాయో అవి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతో రైతుల గుండెల్లో ఆనందోత్సాహాలతో ఉన్నందున కేసీఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం చేశాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,సమన్వ కమిటీ సభ్యులు చిలకముడి విశ్వేశ్వరరావు,రైతు కమిటీ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య,స్థానిక సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు,తెలంగాణ ఉద్యమకారులు మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్,%ూ,ాజ% సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్,లక్ష్మలా వెంకటప్పయ్య,స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు మారేపల్లి ఛార్లెష్,కొల్లు సుబ్బారావు,వివిధ గ్రామల సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓట్లు, అధికారం కోసం పొత్తు పెట్టుకోవడం కాదు

- మొదటి పేజి తరువాయి
అని విపక్షాలను నిలదీశారు. ఢిల్లీకి రాష్ట్ర హెూదాను, నెహ్రూ, అంబేద్కర్ వ్యతిరేకించారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే ఈ ఆర్డినెన్స్ తెచ్చామన్నారు. చట్టం చేసే అధికారం కూడా పార్లమెంటుకు ఉందన్నారు. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లు రాజ్యాంగబద్ధమే అన్నారు.మీ కూటమిలో ఉన్నారనే ఒకే ఒక కారణంతో ఢిల్లీలో జరుగుతున్న అవినీతికి మద్దతు పలకవద్దని అన్ని పార్టీలను కోరుతున్నానని అమిత్ షా అన్నారు. ఈ కూటమి ఉన్నప్పటికీ వచ్చే ఎన్నికల్లో మోదీ పూర్తి మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు. 2015లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి వచ్చిందని, వారి ప్రధాన ఉద్దేశ్యం ఘర్షణ పడటమే అన్నారు. ఇక్కడ బదిలీల అంశం సమస్య కాదని చెప్పారు. వారి బంగ్లాల నిర్మాణం వంటి వాటిల్లో జరుగుతోన్న అవినీతిని దాచేందుకు విజిలెన్స్ విభాగాన్ని నియంత్రించడమే అసలు సమస్య అన్నారు. 2015కు ముందు వివిధ ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని పరిపాలనా వ్యవహారాలు సజావుగా సాగాయన్నారు.

## అమరావతి ఆర్-5 జోన్ లో ఇళ్ల నిర్మాణం ఆపేయండి

- మొదటి పేజి తరువాయి
జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హారిలతో కూడిన ధర్మాసనం తాత్కాలిక స్టే విధించింది. జగనన్న కాలనీల పేరుతో రాజధానేతర ప్రాంత వాసులకు ప్రభుత్వం ఆర్-5 జోన్ లో ఇళ్ల పట్టాలను అందజేసింది. ఇందుకోసం రాజధాని ప్రాంతంలో 1400 ఎకరాలను కేటాయించి, 50,793 మందికి ఇళ్ల నిర్మాణ పత్రాలను మంజూరు చేసింది. అయితే, అమరావతిలోని ఆర్-5 జోన్ ఎలక్ట్రానిక్ సిటీ అని, పేదలకు ఇళ్ల స్థలాలను మరోచోట ఇవ్వాలని రాజధాని రైతులు కోర్టుకెక్కారు. ప్రభుత్వ నిర్ణయం సరికాదని, సీఆర్డీఏ ఒప్పందానికి విరుద్ధమని కోర్టుకు తెలిపారు.

## బీజేపీ ఈవీఎం హ్యాకింగ్ ప్రయత్నాలపై ఆధారాలున్నాయి

వచ్చే లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ప్రతిపక్ష కూటమి I.N.D.I.A. దేశాన్ని విపత్తు, మతపరమైన ఉద్రిక్తత, నిరుద్యోగం నుండి కాపాడుతుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం అ న్నారు. వచ్చే ఎన్నికల్లో I.N.D.I.A.. కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ ఇప్పటికే ప్రణాళికలు మొదలు పెట్టిందని, ఈవీఎంలను హ్యాక్ చేయడానికి ప్రయత్నిస్తోందని తెలిసిందన్నారు. ఇందుకు సంబం ధించి తమ వద్ద కొన్ని సాక్ష్యాధారాలు ఉన్నాయని, మరికొన్ని ఆధారాల సేకరణ కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు మమత రాష్ట్ర సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో ఎలా గెలవాలనే దానిపై బీజేపీ ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకుందన్నారు. ఈవీఎంలను హ్యాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నారనే విషయం తెలిసిందన్నారు. దేశాన్ని కాపాడేది I.N.D.I.A. మాత్రమేనని ఆమె అన్నారు.

## మూడు రోజుల పాటు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్ :**అసెంబ్లీ సమావేశాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధికార పార్టీ నుండి డిప్యూటీ స్పీకర్ పద్మారావు, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుండి మల్లు భట్టి విక్రమార్క, మజ్లిస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై పార్టీలు తమ అబి ,ప్రాయాలను వెల్లడించాయి. మూడ్రోజుల పాటు సమావేశాలు నిర్వహి స్తామని ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో తీసుకున్న చర్యలపై చర్చిస్తామని వెల్లడించింది. అయితే, ఈ సమావేశాలను 20 రోజుల పాటు నిర్వహించాలని కాంగ్రెస్ కోరింది.

### బండి సంజయ్‌ని కలిసిన చీకోటి ప్రవీణ్..

## త్వరలో బీజేపీలోకి?

**హైదరాబాద్** :క్యాసినో గేమ్స్‌తో పాప్యులర్ అయ్యారు చీకోటి ప్రవీణ్. అలానే ఎన్నో వివాదాల్లోనూ చిక్కుకున్నారు. మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ఈడీ కేసులనూ ఎదుర్కొంటున్నారు. ఇటీవల బోనాల పండుగ సందర్భంగా ప్రైవేటు గన్‌మన్లను వెంటబెట్టుకుని లాల్ దర్వాజ అమ్మవారి దర్శనానికి వెళ్లి మరో వివాదంలో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తెలంగాణ బీజేపీ నేతలను వరుసగా కలుస్తున్నారు. అది కూడా ఢిల్లీలో భేటీ అవుతున్నారు. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకే వరుసగా కలుస్తున్నారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ని ఢిల్లీలో చీకోటి ప్రవీణ్ కలిశారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణతోనూ ఆయన భేటీ అయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివాదాస్పద తీరుతో, వివాదాస్పద వ్యవహారాలతో వార్తల్లో ఉండే చీకోటి ప్రవీణ్‌ను బీజేపీ చేర్చుకుంటుందా? అనే చర్చ ప్రస్తుతం జోరుగా సాగుతోంది.

## కాంగ్రెస్‌లో చేరిన జూపల్లి.. కండువా కప్పిన ఖర్గే

**హైదరాబాద్** : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎట్టకేలకు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఈ ఉదయం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతోపాటు కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, వనపర్తికి చెందిన మెగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి సహా పలువురు నేతలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సంపత్ తదిత రులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వాస్తవానికి జూపల్లి గత నెల 20నే కాంగ్రెస్‌లో చేరాల్సి ఉండగా అప్పటి నుంచి ఇది వాయిదా పడుతూ వస్తోంది. మహ బూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రియాంక గాంధీ సమక్షంలో పా ర్టీలో చేరాలని జూపల్లి భావించారు. భారీ వర్షాల కారణంగా అది రద్దయింది. ఆ తర్వా త గత నెల 30న మరో ముహూర్తం ఖరారు చేసినా అది కూడా వాయిదా పడింది. చివరికి నిన్న చేరాలని భావించి ఢిల్లీ వెళ్లినా ఖర్గే అందుబాటులో లేకపోవడంతో కుదరలేదు. చివరికి ఈ ఉదయం ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

### హైదరాబాద్ చరిత్రలో రికార్డ్...

- మొదటి పేజి తరువాయి
కంపెనీగా తెలుస్తోంది. ప్లాట్ నెంబర్ 9లో ఎకరాకు రూ.76.5 కోట్ల చొప్పున మొత్తం రూ.250 కోట్ల ఆదాయం వచ్చింది. ఇదిలా ఉండగా, ఎకరం ధర అత్యల్పంగా రూ.51.75 కోట్లు పలికింది. ఇక గజం ధర సరాసరిని 1.5 లక్షలు పలకడం విశేషం. నియో పోలిస్ ఫేజ్ 2లోని ఈ నాలుగు ప్లాట్ల వేలం ద్వారా హెచ్‌ఎండీఏకు రూ.1,532.20 కోట్ల ఆదాయం సమకూరింది. 45 ఎకరాలలో వున్న 7 ప్లాట్లకు ప్రభుత్వం రూ.2500 కోట్ల ఆదాయాన్ని అంచనా వేయగా.. నేటి తీరు చూస్తే మరింత ఆదాయం సమకూరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ప్లాట్ల వేలంలో షాపూర్ జీ పల్లోంజీ, ఎన్సీసీ, మైహెూం, రాజ్ పుష్పా తదితర రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థలు పాల్గొన్నట్లుగా తెలుస్తోంది.

# నడిగడ్డ తాండ బస్తీ దవాఖానలో నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ





**శుభ తెలంగాణ :** మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో జాతీయ నులిపురుగుల నిర్వహణ దినోత్సవం పురస్కరించుకొని నడిగడ్డ తాండలో బస్తీ దవా ఖానలో మెడికల్ ఆఫీసర్ నీలిమా తో ఆశ వర్కర్ ఇ. వనిత పిల్లలను సమీకరించి ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగు వల్ల వలన పిల్లలకు రక్తహీనత సరైన ఎదుగుదల ఉండదని, వీటిని నియంత్రించి ఆరోగ్య సమాజ నిర్మాణానికి పునాది వేయాలని అన్నారు. ఆల్బ%శీ% డోజల్ మాత్రాల వల్ల ఎటువంటి హాని ఉండదని, నులిపురుగులను అరికట్టడానికి ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు వారు ప్రతి ఒక్కరూ మాత్రలు వేసుకోవాలనే సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ఉండాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ఈ వనిత, దేవనూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసిన రిపోర్టర్లు...!





**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట) ఆగస్టు 4:**నాదెండ్ల మండలం: నాదెండ్ల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బదిలీ అయి వచ్చిన నూతన ఎస్సై బలరాం రెడ్డిగారిని మర్యాద పూర్వకంగా కలిసిన రిపోర్టర్లు అదేవిధంగా జీవితంలో అనేక ఉన్నత పదవులు పొందాలని కర్తవ్యం పట్ల అంకితభావం విధి నిర్వహణలో మంచిగా పొందాలని అలాగే జీవితంలో మరెన్నో పదవులు ఆశించాలని కోరుకుంటున్నాం.పుష్పగుచ్చం అందించిన- పల్నాడు బ్యూరో సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక రావిపాటి రాజా రిపోర్టర్ చిలకలూరిపేట ఇన్చార్జి న్యూస్ ఇండియా ప్రత్తిపాటి చిన్న రిపోర్టర్ మరియు ఇతరులు....!

# ఓటర్ వెరిఫికేషన్ చేస్తున్న 26వ డివిజన్ అధ్యక్షులు జాజుల కృష్ణ.



**శుభ తెలంగాణ :ఒంగోలు ఆగస్ట్03:**ప్రకాశం జిల్లా ఒంగోలులోని 26 డివిజన్ అమ్మిశెట్టి వీధిలో ఇంటింటికి తిరిగి ఓటరు వెరిఫికేషన్ చేస్తు,నూతన ఓట్లని చేర్చడం, ఓటర్లకు తగిన సమాచారాన్ని అందజేస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో 26 వ డివిజన్ అధ్యక్షులు జాజుల కృష్ణ, వేమూరి గణేష్,రావులపల్లి ప్రేమ్ కుమార్,మణికంఠ శ్రీనివాసులు , చిట్టిబోయిన రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ రైతు బాంధవుడుఅనీ మరోసారి నిరూపించారు రైతులకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్

**శుభ తెలంగాణ :** రైతుల పక్షపాతి కేసిఆర్ సార్ అందువల్లే తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగింది. కావున రేపు ఉదయం 8 గంటలకి ఇర్విన్ గ్రామంలో మన రైతు బాంధవుడు కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం ఉంటుంది కావున కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ,ప్రజాప్రతినిధులు, యువకులు ,మహిళల, పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని కోరుతున్నాము ... ఇది పార్టీ పండుగ కాదు రైతుల పండగ , గ్రామంలో ఉన్న రైతులందరూ పాల్గొనాలని కోరుతున్నాము.లి కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్య గౌడ్ ఎంపిటిసి ఇట్లు.



%దీ=ూ% పార్టీ ఇర్విన్

# చంద్రబాబు పెద్ద కటింగ్, ఫిటింగ్ మాస్టర్.....!

- ప్రజలు ఎందుకు ఛీకొడుతున్నారో రాసుకోవడానికి మీకు రెడ్ బుక్ కావాల్సిందే
- 151 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని ముఖ్యమంత్రి అయిన జగన్‌ను ఎమ్మెల్యేగా కూడా గెలవలేని లోకేష్ కు విమర్శించే అర్హత ఉందా..?
- బీసీల గురించి లోకేష్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం
- లోకేష్‌కు దమ్ముంటే బీసీ కార్పొరేషన్లను ఎత్తేస్తా... అని అనగలడా..?
- మున్సిపల్ ఎన్నికల్లో కుప్పంలో ఓడిపోయి.. ఇప్పుడు వైనాట్ పులివెందుల అంటున్నారు
- చంద్రబాబు మేకపోతు గాంభీర్యం గురించి అందరికీ తెలుసు
- సాగునీటి పాఠాలు నువ్వు చెప్పడం కాదు.. ప్రజలే నీకు మరోసారి గుణపాఠం చెబుతారు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- లోకేష్,చంద్రబాబునాయుడుపై నిప్పులు చెరిగిన మంత్రి విడదల రజిని...!

**శుభ తెలంగాణ (చిలకలూరిపేట )ఆగస్టు 4**
చంద్రబాబును మించిన కటింగ్, ఫిటింగ్ మాస్టర్ మన దేశంలోనే లేరని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ధ్వజమెత్తారు. చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రి ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి విడదల రజిని లోకేష్, చంద్రబాబునాయుడుపై నిప్పులు చెరిగారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పాదయాత్రలో భాగంగా లోకేష్ మాట్లాడిన మాటలు అతడి మానసిక దుస్థితికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రజలు ఎమ్మెల్యేగా కూడా గెలవకుండా చేశారనే కోపమే ఆయన మాటల్లో కనిపించిందన్నారు. పదే పదే రెడ్ బుక్... రెడ్ బుక్ అని జం చేస్తున్నాడని, వచ్చే ఎన్నికలలో టీడీపీ ఓటమికి ఇది కూడా ఒక కారణమవుతుందని పేర్కొన్నారు. రెడ్ బుక్ పేరుతో అధికారులను , ప్రజలను లోకేష్ బెదిరిస్తున్నాడని చెప్పారు. తెలుగుదేశంపార్టీకి ఇప్పుడు ఆ రెడ్ బుక్ అవసరం చాలా ఉందని, మరోసారి కూడా ఓడిపోయాక ప్రజలు ఎందుకు ఛీదరించుకుంటున్నారో రాసుకోవడానికి ఆ రెడ్ బుక్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

**సీఎం ను విమర్శించే స్థాయి లోకేష్ కు లేదు**

ఏకంగా 151 మంది ఎమ్మెల్యేలను ఒంటి చేత్తో గెలిపించుకుని, ముఖ్యమంత్రి అయిన జగనన్నను కనీసం ఎమ్మెల్యేగా కూడా గెలవలేని లోకేష్‌కు విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. లోకేష్ కటింగ్... ఫిటింగ్ అంటూ మాట్లాడుతున్నాడని, రైతులకు సంపూర్ణ రుణమాఫీ అని 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చి, ఆ హామీని తుంగలో తొక్కి అరకొర డబ్బులు రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర చంద్రబాబుది అని, అసలైన కటింగ్ అంటే ఇదేనని మంత్రి దుయ్యబట్టారు. డ్వాక్రా రుణాలు మొత్తం మాఫీ చేస్తానని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా మాఫీ చేయకుండా ప్రజలను మోసం చేసిన నీచ చరిత్ర టీడీపీది అని, అసలైన ఫిట్టింగ్ అంటే ఇది అని దుమ్మెత్తిపోశారు. ఇలా 600 హామీలు ఇచ్చి మోసం చేసిన తెలుగుదేశంపార్టీని 600 సార్లు కట్టింగ్, ఫిట్టింగ్ అని అనాల్సి ఉంటుందన్నారు.

**బీసీల గురించి లోకేష్ మాట్లాడటం హాస్యాస్పదం**

బీసీల బాగోగులు లోకేష్‌కు ఇప్పుడే గుర్తొచ్చినట్లున్నాయని మంత్రి మండిపడ్డారు. జగనన్న బీసీల కోసం ఎంతో చేస్తున్నారని తెలిపారు. లోకేష్‌కు దమ్ముంటే... జగనన్న బీసీల కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను ఎత్తేస్తా... అని చెప్పగలడా అంటూ సవాల్ విసిరారు. జగనన్న నలుగురు బీసీలకు ఏకంగా రాజ్యసభ సీట్లు ఇచ్చారు... ఇలా చేయకూడదు అని లోకేష్ అనగలడా అని ప్రశ్నించారు. ఏకంగా 11 మంది బీసీలను జగనన్న మంత్రులుగా చేశారు. ఇది తప్పు.. ఇలా నేను చేయను అని లోకేష్ అనగలడా అని సవాల్ విసిరారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చారు...? ఇప్పుడు ఎంతమంది బీసీలు మంత్రులుగా ఉన్నారు...? దమ్ముంటే లోకేష్ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలడా అని ప్రశ్నించారు.

**పల్నాడును దోచుకుతిన్నారు**

పల్నాడులో సున్నపురాయిని దోచుకుతిన్నది టీడీపీ నాయకులే అని మంత్రి దుయ్యబట్టారు. సున్నపురాయిక్వారీల్లో మీరు చేసిన అక్రమ మైనింగ్ ఇంకా గుర్తుందని చెప్పారు. పల్నాడు కేంద్రంగా గ్రానైట్ లారీల మాఫియాను నడిపిన నీచ చరిత్ర టీడీపీది అని దుయ్యబట్టారు. గ్యాస్ ఉచితంగా ఇస్తామంటూ లోకేష్‌గ్యాస్ కొడుతున్నారని ధ్వజమెత్తారు.

**పగటి కలలు కంటున్నారు**



చంద్రబాబునాయుడు వైనాట్ పులివెందుల అంటూ పగటి కలలు కంటున్నారని మంత్రి ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడికి దమ్ముంటే ముందు తన సొంత నియోజకవర్గం కుప్పంలో ఏ పార్టీతో పొత్తు లేకుండా పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఒంటరిగా పోటీ చేసే దమ్మే లేని వాళ్లు వైనాట్ పులివెందుల అంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం అత్యంత హాస్యాస్పదమని నిప్పులు చెరిగారు. ప్రజలు నవ్వుతారనే ఇంగితజ్ఞానం లేకుండా తండ్రి కొడుకులు సభల్లో గొప్పలు చెబుతున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టులపై ప్రజలకు పాఠాలు చెబుతున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు ప్రజలే గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

# గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషక ఆహారాలను తీసుకోవాలి

## రాష్ట్ర పురపాలక పట్టణాభ్యుద్ధిశాఖ మంత్రి ఆది ములపు సురేష్



**శుభ తెలంగాణ యర్రగొండపాలెం ఇంఛార్జి ఆగస్ట్ 03:**ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం, కళ్యాణ మండపం నందు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా గర్భిణులు బాలింతలకు ఇంటి వద్దకే పోషకహర కిట్లు పంపిణీ (టేక్ హెూమ్ రేషన్ ) కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి సురేష్ పాల్గొని వారికి కిట్లు అందజేసారు . ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, గర్భిణీ స్త్రీలను బాలింతలను తన తోబుట్టుగా చూసుకుంటూ వారి ఆరోగ్యం కొరకు మంచి పోషణ ఆహారాన్ని అందించాలని సంకల్పంతో రాష్ట్రంలో ఉన్న గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషక విలువల కలిగిన ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్టీయూ నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి....!

**శుభ తెలంగాణ :(చిలకలూరిపేట) ఆగస్టు 4:**రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము (%ూఖ%) పల్నాడు జిల్లాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర/జిల్లా/ రీజియన్/మండల/సెక్టార్ నాయకులు,కార్యకర్తలు %ు% ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు కోరారు.చిలకలూరిపేట పట్టణంలో ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయం లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ ఎస్టీయూ రాష్ట్రసంఘం యిచ్చినపిలుపు మేరకు బదిలీలు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో గత రెండు నెలలుగా జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ. రేపు(04-08-2023)శుక్రవారం సాయంత్రం 5-00గంటలకు %ూఖ% ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టరేట్ దగ్గర జరిగే నిరసన కార్యక్రమం నందు ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొని జయప్రదం చేయు లాగున వీలు కల్పించుకొన వలసినదిగా కోరుచున్నాము. ఎస్టీయూ రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ శ్రీ కె కోటేశ్వరరావు. మాట్లాడుతూ ఉద్యమాలు పోరాటాల ద్వారానే సాధ్యం మన సమస్యలు పరిష్క రించబడతాయని అన్నారు.జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు కార్యదర్శి షేక్ జామీరబాషా.హనుమంతు నాయక్ కాలేషా జయప్రకాష్. అంకమ్మరావు. సాగర్ బాబు చిన వెంకటస్వామి. ఏడుకొండలు.శ్రీనివాసరావు. సోమ్లా నాయక్ యం వీరానేయులు..ఫరిసా తదితరులు తెలిపారు.




# మదీనాగూడా క్రోమో దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం

**శుభ తెలంగాణ :** ఈ ఘటన లో ఒక్కరు మృతి ముగ్గురు కి తీవ్ర గాయాలు

మియాపూర్ పరిధి లోని మదీనాగూడ లో 01.08.2023 నాడు తెల్లవారు జామున అందజ 02:40 గంటలకు మృతుడు గోపీనిడి వెంకట స్వరూప్, తండ్రి: లేట్ వీర రాఘువులు, వయస్సు: 29 సంలు, వృత్తి క్యాబ్ డ్రైవరు, నివాసం అమీన్ పూర్, సంగారెడ్డి అనే వ్యక్తి తన స్నేహితులైన అనిల్, సుమంత్ లతో కలిసి మదినగూడ లోని క్రొమా దగ్గర గల ఫూట్ ఓవర్ బ్రిడ్జ్ క్రింద ఇంటికి వెళ్లాడానికై వేచి ఉండగా అదే సమయంలో చందానగర్ నుండి మియాపూర్ వైపు వెళ్ళు రోడ్డులో ఒక హూండాయి %ఱ%-10 కార్ %దీ.చీశీ. ూ07ఖీచీ%6078 గల డ్రైవరు(సాయి కృష్ణ కాంత్ %ూ/శీ% వెంకటేష్, వయస్సు: 27 సంలు, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి) తన కార్ ను అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి నిల్చుని ఉన్న ముగ్గురికి టక్కరు ఇవ్వగా అట్టి ముగ్గురికి తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. దాంతో చుట్టుపక్కల వారు వెంటనే అట్టి ముగ్గురిని ఆంబ్యులెన్స్ లో దగ్గరలో గల అర్చన హాస్పిటల్ కి తరలించగ వెంకట స్వరూప్ చికిత్స పొందుతూ సమయం అందజ 05:45 గంటలకు చనిపోయినట్లుగా డాక్టర్ గారు నిర్ధారించారు.

# 2300 కి.మీ.ల మజిలీకి చేరుకున్న యువగళం...!




**శుభ తెలంగాణ :**సైకో ప్రభుత్వంపై సమరభేరి మోగిస్తూ జనప్రభంజనమై సాగుతున్న యువగళం పాదయాత్ర ఈరోజు కొండ్రముట్ల వద్ద 2300 కి.మీ. మైలురాయికి చేరడం సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా వరికపూడిశెల ప్రాజెక్టుకు హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించాను. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు అంది పల్నాడు ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుంది. బొల్లాపల్లి మండలంలో ప్రజల సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
4 ఆగస్టు 2023
www.subhatelangana.in



# పిట్లం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు..

**శుభ తెలంగాణ :**నాయకులుకామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని గడి హనుమాన్ ఆలయం వద్ద గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రుణమాఫీ చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా టపాకాయలు కాలుస్తూ,మిఠాయిలు పంచిపెట్టుకుని సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఎక్కడ లేని విధమైనటువంటి పరిపాలనను అందిస్తూ ప్రజలకు ఆర్థికంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులను బాగు చేయాలి వారి జీవితాలు బాగుపడాలి అని ఆలోచన చేస్తూ రైతు సంక్షేమ కోసమే పని చేస్తున్నటువంటి సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ రైతులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిట్లం ఎంపిపి కవిత విజయ్,జెడ్పిటిసి ఆరికల శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి,స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి,సహకార సంఘం అధ్యక్షులు ఒంటరి శపథం రెడ్డి,బారాస మండల పార్టీ అధ్యక్షుడు వాసరి రమేష్,ఉపాధ్యక్షుడు మంచి శశిధర్,స్థానిక రైతులు బుడాల భీమయ్య,బండి



కిష్టయ్య,పెనుగండ్ల బాల్రెడ్డి,ఏనుగండ్ల లింగారెడ్డి,డాకూరి బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 60వ రోజు ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ల సేవలు....!




**శుభ తెలంగాణ :**ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నాం. 60వ రోజు రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 945 మందికి భోజనాలు సరఫరా చేశారు. అన్న క్యాంటీన్ల వద్ద తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. గురువారం రెండు అన్న క్యాంటీన్ల వద్ద తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్ సింగ్, తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

# అసెంబ్లీలో తడ్కల్ మండల గాళ్ళని వినిపించండి

● టిపిసిసి ఉపాధ్యక్షుడు పట్లోళ్ల సంజీవరెడ్డి



**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని తడ్కల్ గ్రామాన్ని మండలం కేంద్రంగా చేస్తామని గతంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని. ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారని. తమ ప్రాంత గళాన్ని శాసనసభలో వినిపించగలరని కాంగ్రెస్ సిఎల్పి నాయకుడు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే జగ్గారెడ్డి , శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డికి టిపిసిసి ఉపాధ్యక్షుడు పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం తడ్కల్ మండల సాధన సమితి సభ్యులు కలిసి వినతిపత్రం ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం రైతు హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ పాటిల్ , జనార్ధన్ పాటిల్ , శివానంద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయమని అడుగుతే ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బీఆర్ఎస్ కాండువ కప్పారు



**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఆందోల్ నియోజకవర్గం లోని నీల బోయిన వాగు తాండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మా తాండ గ్రామపంచాయమని అడగడానికి పోతే బిఆర్ఎస్ లో కలిశామని కండవల్లి కప్పారు కానీ మేము టిఆర్ఎస్ లో కలవలేదు మేము కాంగ్రెస్ నే ఉంటామని ఈరోజు త్రిష దామోదర ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు నాకు చెప్పకుండా ఇలా చేయడం అన్యాయంగా ఉందని తాండవాసులు బన్సలాల్ . రమేష్. గోపాల్. విట్టల్. మల్లేశం. సంతోష్. తెలిపారు ఈ కార్యక్రమంలో టెక్మాన్ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్. మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. మండల ఎన్ ఎస్ యు ఐ. అధ్యక్షులు చాకలి అడివయ్యా. టేక్మాల్ అధ్యక్షులు. కిషోర్. ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలాల్ రాథోడ్ .మెదక్ డిస్టిక్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ షేక్ మజార్. విట్టల్ గౌడ్. రాజా గౌడ్ .యువజన అధ్యక్షులు. పాల్గొన్నారు.

# గౌరారం లో ప్రారంభోత్సవానికి సిద్ధమైన నూతన గ్రామ పంచాయతీ భవనం...



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం పూర్తయి తుదిమెరుపులు దిద్దుకుంది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ భవనం అన్ని పనులు పూర్తయ్యాయని ప్రారంభోత్సవానికి సిద్ధమైందని త్వరలోనే మన జుక్కల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే హనుమంత్ సిందే చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిపిస్తామని వారు తెలిపారు.

# నులి పురుగుల నివారణ మందులపై అవగాహన కార్యక్రమం..

**శుభ తెలంగాణ :**పిట్లం మండలంలోని చిల్లరి గ్రామంలో నీ నిర్వహించిన కార్యక్రమంలో

జాతీయ నులిపురుగల నివారణ కార్యక్రమంను పురస్కరించుకొని నులి పురుగుల మందుల పై గురువారం ఏఎన్ఎం సుశీల అవగాహన కల్పించారు. మాట్లాడుతూ పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణకు 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలు ప్రతి ఒక్కరు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని ఏఎన్ఎం సుశీల అన్నారు గురువారం చిల్లర్గి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన నులి పురుగుల మందులను విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, ఆహారం, మురుగు చేతుల ద్వారా చర్మం లోపలికి చొచ్చుకుపోవడం వల్ల వీటి సంక్రమణకు గురవుతారని విద్యార్థులు శుభ్రతను తప్పక పాటించాలన్నారు. నులి పురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీతన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు



తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. నులి పురుగుల నివారణ మాత్రలతో ఎంతో ఉపయోగం ఉంటుందని, ఇతర జబ్బులకు మందులు వాడే పిల్లలు ఈ మాత్రలు వేసుకోవద్దని వైద్యులు సూచిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ లక్ష్మి సునీత మంజుల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మాజీలు తాళలేసిన వైనం, తాసిల్దార్ చోరవతో సర్దుమణుపు.



**శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలోని ఉదయశ్రీ గ్రామ సమాఖ్య మండలి కార్యాలయం కు మాజీ అధ్యక్ష కార్యదర్శులు తాళలేసిన వైనం గురువారం చోటుచేసుకుంది. ఏపీఎం రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గత 2008,-10 సంవత్సరాలలో బొల్లికొండ. భద్రమ్మ, భవాని గ్రామ సమైక్యకు అధ్యక్ష కార్యదర్శులుగా ఆనాడు కొనసాగారు.ఆ సంవత్సర కాలంలో ఎంపీ పీరియడ్లో బిల్డింగ్ కట్టడానికి అనుమతులు వచ్చినప్పుడు వారికి ప్రొసిడింగ్ వచ్చిన ఈన్ని లక్షల లో కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, వచ్చినప్పుడు కంటే ఎక్కువగా బిల్డింగుకు ఖర్చు పెట్టడం జరిగిందని పెట్టాల్సిన ఖర్చు కంటే ఎక్కువ పెట్టడం, మండల సమైక్య కు పెట్టిన డబ్బులు మాకు రావాలని వారు అడుగుతున్నారని, ఆ రూపాయలు మండల సమైక్య వి కాబట్టి మండల సమైక్య నష్టపోతదని వాటిని అడ్వాన్స్ కింద పెట్టడం జరుగుతుందని, తీర్మానం చేయడం జరిగిందని అధ్యక్ష కార్యదర్శులు పర్సనల్గా బిల్లింగ్ కు ఖర్చు పెట్టామని మాకు చెల్లించాలని మాపై వత్తిడి చేస్తున్నారని ఏపిఎం రవీందర్ తెలిపారు. మాకు ఆన్లైన్లో నుంచి తీసి మాకు చెల్లించాలని వారు అంటున్నారని నాకు ఆన్లైన్ నుంచి తీసే అధికారం లేదు అని ఆ పాలసీ రాష్ట్రవ్యాప్తంగా ఉంటుందని, పిడి గారికి కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయాలని ఇలా మండల కేంద్రంలో ఉన్న సమైక్య మండల కి తాళాలు వేయకూడదని అన్నారు. వెంటనే సమస్య తెలుసుకున్న మండల తాసిల్దార్ అశోక్ కుమార్ ఉదయ్ శ్రీ మండల సమైక్య కి చేరుకొని మాజీ అధ్యక్ష కార్యదర్శులతో మాట్లాడి సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లాలని ఇలా ఆఫీసుకు తాళం వేయకూడదు అని 10 సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి వారి చేతనే తాళాలు తీయించి సమస్యను సర్దుమనిపించారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ అశోక్ కుమార్ ఏపిఎం రవీందర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరారంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన టిఆర్ఎస్ నాయకులు...




**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పటేల్ మాట్లాడుతూ మన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం రైతుల రుణమాఫీ చేశారు అని మాట తప్పని మనిషి అని ఎల్లప్పుడు ప్రజల శ్రేయస్సు కోరే రైతు బాంధవుడు అని ప్రజల మనిషి ప్రజల కొరకు పనిచేసే మనిషి గొప్ప మనసున్న మహారాజుని ఎల్లప్పుడూ పేదల సంక్షేమాన్ని కోరే గొప్ప వ్యక్తిత్వం కల ఏకైక సీఎం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఎస్ రాములు పంచాయతీ వార్డు మెంబర్లు డి. సాయిలు, ఎల్లయ్య, మహేందర్, %య%.శంకర్, సత్తయ్య, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** కుటుంబ కలహాలతోటి ఊహించని రీతిలో మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి విద్యార్థి మిత్రులు.నర్సింహులపేట గ్రామంలో మర్రి ఉమేష్ ఇటీవల కాలంలో కుటుంబ కలహాలతోటి ఆత్మహత్య చేసుకున్నారు విషయం తెలుసుకున్న మిత్ర బృందం కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబ ఆర్థిక ఇబ్బందులను గ్రహించిన 2009-10, పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూపాయలు 10000/ నగదు, రెండు క్వింటాల బియ్యం ఆయిల్ డబ్బా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు మర్రి ఉమేష్ కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. మా మిత్ర బృందంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, స్నేహితులు మందుల యాకూబ్ మహంకాళి నరేష్, బయ్య మహేష్,గుగులోత్ వీరు,రవి,రమేష్,నరేష్, వీరన్న,సోమన్న,మురళి గౌడ్,స్వామి,కొండ గణేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# నూతన తహసీల్దారుగా శేషగిరి రావు



**శుభ తెలంగాణ ::**అడ్డగుడూరు మండల తహశిల్దార్ జి.దశరథ బదిలిపై వెళ్లగా వారి స్థానంలో అమ్మనగంటి శేషగిరి రావు నూతన తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దారుగా కార్యాలయ సిబ్బంది, మరియు విఆర్ఎలు శాలువ కప్పి స్వాగతం పలికారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలి



**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో వేతనాలు పెంచాలి. త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోతు రామ్ చందర్ డిమాండ్ చేశారు. గత ఏడాది సెప్టెంబర్ నెలలో కార్మికులకు సంబంధించిన అనేక సమస్యలపై ఒప్పందాలు కుదిరాయని ఈ ఒప్పందాలను అమలు చేయకుండా యజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందని అన్నారు. కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమను దోచుకుంటూ చట్టబద్ధమైన వేతనాలు. సౌకర్యాలు ఏర్పాటు చేయనప్పటికీ సింగరేణి అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరించడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికులను యజమాన్యం గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రామ్ చందర్ డిమాండ్ చేశారు

## హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులు



**శుభ తెలంగాణ :**జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో తొలిసారిగా పర్యటించిన ఝాన్సీ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికిన కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.
ఈరోజు కొడకండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తలసమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పార్టీ కోసం సైనికులు లాగా పని చేయాలని రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని. కార్యకర్తలకుమనో ధైర్యం. భరోసా కల్పించారు కల్లబొల్లి బి ఆర్ఎస్ రోజులు దగ్గర పడ్డాయి దుయ్యబట్టారు వారి మాటలు నమ్మొద్దని. అలాగే గ్రామపంచాయతీ సిబ్బందికి సంఘీ బావం ప్రకటించారు/గ్రామపంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంటు. చెయ్యాలని పంచాయతీ కార్మికులకు జీవో .నెంబర్ 60. ప్రకారం వేతనాల చట్టం ,పెంపు మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు కారోబార్. బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని . తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా 12, 769 గ్రామపంచాయతీలలో 50 వేలమంది గ్రామ సిబ్బంది. పనిచేస్తున్నారని వీరిలో పారిశుద్ధ్య కార్మికులు ,స్వీపర్లు పంపు ఆపరేటర్లు .ఎలక్ట్రిషన్ ,డ్రైవర్స్ కారోబార్ ,బిల్ కలెక్టర్, తదితర కేటగిరీలలో నర్సరీలు వైకుంతధామాలు పార్కు ఆఫీసులలో విధులునిర్వహిస్తున్న 30 సంవత్సరాలు పనులు చేస్తున్నప్పటికీ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ పనులు గుర్తించి. పని భద్రత కనీస వేతనాలు, పిఎఫ్ ,ఈఎస్ఐ ,ప్రమాద బీమా ,లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని పిఆర్సి లో .నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి 19వేల రూపాయలు చెల్లించాలని జీవో 60లో ఉన్నా కూడా చేయడం లేదని. మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి ,పాత పద్ధతిలోని వివిధ కేటగిరీలు యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండులను .నెరవేర్చి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు ..తదనంతరం కొడకండ్ల మండల పరిధిలోని నర్సింగపురంలో యాదగిరి భార్య సుదగాని నరసమ్మ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఎడునుతల గ్రామంలో రయారపు యకయ్య భార్య లక్ష్మి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. రామవరం గ్రామంలో చెరుకు సైదులు చనిపోగా అలాగే సర్దార్ యాకయ్య రామాలయానికి పని చేస్తుండగా చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..



**శుభ తెలంగాణ :** తెలంగాణలో 19000 వేల కోట్ల రైతుల రుణమాఫీ చేస్తున్నందుకు డోర్నకల్ మండల కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి సెంటర్ లోని టపాసులు పేల్చి గురువారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదేశాల మేరకు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నున్న రమణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, ఎంపీపీ బాలు నాయక్, మున్సిపాలిటీ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, వార్డ్ కౌన్సిలర్ సురేందర్ జైన్, రామనాథం, మాజీ జెడ్పిటిసి గొల్ల చర్ల సత్తిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఉప సర్పంచ్లు వార్డ్ నెంబర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గీసుగొండలో ఎఫ్ ఎల్ ఎన్ రెండు మండ లాల స్థాయి ప్రాథమిక శిక్షణ




**శుభ తెలంగాణ** :గీసుగొండ . ఎంపీపీ ఎస్ పాఠశాలలో గురువారం మండల స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ 2 ప్రాథమిక శిక్షణ కార్యక్రమం హెచ్. ఎం.కోర్స్ డైరెక్టర్ ప్రభ అధ్యక్షతన జరిగింది. ఇల్లు ముఖ్యఅతిథిగా ఎఫ్ ఎల్ ఎన్. ఓఎం బాల కుమార్ సమక్షంలో కొనసాగించారు. అర్పిలు లక్ష్మీపతి. ఎస్ పద్మ. ఎమ్మార్పీ సిబ్బంది. సీఆర్పీలు. వివిధ పాఠశాలల హెచ్ఎంలు టీచర్స్ పాల్గొన్నారు. తొలి పలుకులలో. కోర్సు లక్ష్యాలు శిక్షణ కార్యక్రమ. వివరాలు తెలిపారు

## అబ్దుల్లాపూర్మెట్ నూతన తహసీల్దార్ అశోక్ రెడ్డి



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 03 శుభ తెలంగాణ :**అబ్దుల్లాపూర్మెట్ మండల తహసీల్దార్ గా అశోక్ రెడ్డి బదిలీపై వచ్చారు. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా ఇక్కడ తహసీల్దార్గా పనిచేసిన అనితారెడ్డి హైదరాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. దీంతో ఆమె స్థానంలో యాదాద్రి జిల్లా రామన్నపేటలో పనిచేస్తున్న అశోక్ రెడ్డి అబ్దుల్లాపూర్మెట్ కు బదిలీపై వచ్చారు. బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

# జాతీయ నులి పురుగుల నివారణ దినం



**టేకులపల్లి ఆగస్టు 3 శుభ తెలంగాణ :** జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 %ఎస్త్ర% టాబ్లెట్ టేకులపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మరియు కాలేజీలలో పిల్లల చేత మింగించే కార్యక్రమం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ కందుల దినేష్ గారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిర్వహించారు ఈ సందర్భంగా టేకులపల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మండల అధ్యక్షురాలు శ్రీమతి భూక్యా రాధ గారు లాంఛనంగా ప్రారంభించారు రేపటి ఆరోగ్య భారత్ సమాజం నిర్మించడం కోసం నేడు ఎదిగే వయసు పిల్లల ఆరోగ్య సంరక్షణ కొరకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అని దీనిలో భాగంగా పిల్లల కడుపులోని నులిపురుగులు ప్రేగుల్లో తిష్ట వేసి పిల్లల తీసుకున్న పోషకాహారాలను మొత్తం నులి పురుగులు తీసుకోవడం ద్వారా వారి శారీరక మానసిక ఎదుగుదలకు తీవ్ర ప్రతిబంధకంగా మారుతుంది నులిపురుగుల వ్యాధి వల్ల పిల్లల్లో సరి అయిన ఎదుగుదల లేకపోవడం చదువుల్లో ఆటల్లో రాణించలేకపోవడం నీరసం వ్యాధి నిరోధకత లోపించడం రక్తహీనత తో పాటు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతారు కాబట్టి ప్రతి సంవత్సరం 6 నెలల వ్యవధిలో రెండుసార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా పిల్లలకు నులిపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత అనగా ఆహారం తీసుకునే ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు పద్ధతి ప్రకారం పరిశుభ్రం చేసుకోవడం బయటకు వెళ్ళినప్పుడు చెప్పులు వేసుకోవడం బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయకుండా ఉండడం పండ్లు కూరగాయలు పరిశుభ్రంగా కడిగిన తర్వాత మాత్రమే ఉపయోగించుకోవడం పరిశుభ్రమైన ఆహార పానీయాలను మాత్రమే స్వీకరించడం తో పాటు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం జరుగుతున్న తీరు తెన్నులను జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బాలాజీ డాక్టర్ మణికంఠ రెడ్డి లు పరిశీలించారు ఈ రోజు జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని అందరూ సర్పంచులు స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సీతమ్మ వజ్జా పార్వతి కోయగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్ కేజీబీవీ ఎస్ ఓ సంతు ఉపాధ్యాయులు లాలయ్య వార్డెన్ సైదులు ప్రశ్న హరిలాల్ ముత్తయ్య వీరయ్య శ్రీనివాస్ సూపర్వైజర్లు వీసం శకుంతల గుజ్జ విజయ నాగుబండి వెంకటేశ్వర్లు పోరండ్ల శ్రీనివాస్ ఏఎన్ఎం లు రమాకుమారి వెంకటరమణ ఆశా కార్యకర్తలు నిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## మనుగడ కోసం మభ్యపెడుతున్నారు

- మాయ మాటలు చెబుతూ ఎంపిటిసిలకు ఎరవేస్తున్నారు
- కల్లబొల్లి మాటలు చెబుతూ కండువాలు కప్పుతున్నారు
- ఇల్లందుఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**టేకులపల్లి ఆగస్టు 3 శుభ తెలంగాణ :** గత సార్వత్రిక ఎన్నికల్లో కనకయ్య ఓడిపోతే జెడ్పీటీసీగా గెలిపించుకుని జడ్పీ చైర్మన్ పదవి ఇస్తే పార్టీకే వెన్నుపోటు పొడిచిన విషయం ప్రజలకు తెలుసన్నారు. పదవి ఇచ్చి మంచి ఉన్నత స్థానంలో నిలబెట్టిన కనకయ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి రుణపడి ఉండాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలు చేయడం విచారకరమన్నారు. ఇంటి దేవుడికి దన్నం పెట్టకుండా బయట వారికి అన్నం పెడతా అన్న విధంగా కనకయ్య వ్యవహారం కనబడుతుందన్నారు
పొంగులేటిని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ టిక్కెట్లు ఇప్పించుకునే దమ్ము పొంగులేటికి ఉందా అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో పార్టీ మారిన వారు పశ్చాతాప పడే రోజులు వస్తాయన్నారు. పొంగులేటి సభకు ఎంతమంది ప్రజలు వచ్చారు నియోజవర్గ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు
అనంతరం ఎంపీటీసీలు చింత శాంతకుమారి, పూనెం స్వప్న, బానోత్ మౌనికలకు గులాబీ కండువాలు కప్పారు
ఇకపైన దిగజారుడు రాజకీయాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు జోలికి గాని వస్తే సహించేది లేదన్నారు. నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో జరిగిన అభివృద్ధిని ప్రజలు కళ్ళారా చూస్తున్నారని మీ కల్లబొల్లి మాటలతో నిజాన్ని కప్పలేరని అన్నారు. ఇకపైన ఇలాంటివి మానుకోవాలని హితవు పలికారు
ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, జిల్లా నాయకులు బానోత్ రామా నాయక్, మండల అధికార ప్రతినిధి భానోత్ కిషన్ నాయక్, భూక్య పాప నాయక్, అనంతల శీను, దళపతి శీను, భూక్య పాప నాయక్ పాల్గొన్నారు

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**డోర్నకల్ ఆగస్టు 3 శుభ తెలంగాణ :** రైతులకు రుణమాఫీ చేస్తున్నందుకు డోర్నకల్ మండలం దుబ్బ తండ గ్రామపంచాయతీ పరిధిలోని సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్థానిక సర్పంచ్ భారతి బాల్య రైతులు మహిళలు ప్రజలు తదితరులు చేశారు.


## ఆల్బెండజోల్ వల్ల ఏమి ప్రమాదం ఉండదు.

డాక్టర్ యమునా.



**శుభ తెలంగాణ :** నులి పురుగులు నిర్మూలన కార్యక్రమంలో పిహెచ్ సి డాక్టర్ యమునా ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వల్ల ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని అన్నారు. నివారణ కార్యక్రమంలో మాట్లాడుతూ గూడూరు మండలం అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 7295 మంది పిల్లలు ఉండగా వారిలో 6,107 మంది పిల్లలకు ఈ మాత్రలు వేయడం జరిగిందని మిగతా వారికి కూడా మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. వారి తల్లిదండ్రులు కూడా పిల్లల శ్రద్ధ వహించి ఈ మాత్రలు వేయించడానికి ముందుకు రావడం సంతోషకరమని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పి హెచ్ ఎన్ కోమల, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, ఐటీ కృష్ణ ,ఏఎన్ఎం కరీమా, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలకలలాడుతున్న సింగూర్ ప్రాజెక్టు



**శుభ తెలంగాణ :**ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతి పెద్ద ప్రాజెక్టు సింగూర్ ప్రాజెక్టు ఈ సంవత్సరం బారి వర్షాలతో నిండు కుండలా కలకలలాడుతుంది.త్రాగు సాగునీటికి పుష్కలంగా ఉండటంతో ఇక్కడి రైతన్నలు రెండు పంటలకు సరిపడా నీరు చేరిందని రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత నీటి మట్టం 523.143 మీటర్లు,ప్రస్తుత నీటినిల్వ 27.357 టిఎమ్సిలు .ప్రస్తుతానికి ఎగువ నుండి వరద 500 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది.బయటికి 505 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా నిలిపివేసినట్టు ఆ శాఖ అధికారులు తెలిపారు.

## గ్రంథాలయాల నిర్వహణలో అలసత్వానికి తావులేదు



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 3 శుభ తెలంగాణ :**రంగారెడ్డి జిల్లాలో గ్రంథాలయాల నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని వాటి అభివృద్ధి కి సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణా రెడ్డి అన్నారు. బడంగ్ పేట జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లాలోని శాఖా గ్రంధాలయ గ్రంథపాలకులు (లైబ్రేరియన్)లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత ఎంతో పెరిగిందని దానికి తగ్గట్టుగా మన పనితీరు మెరుగు పరుచుకోవలసిన అవసరం ఉన్నదని చెప్పారు. శాఖ గ్రంథాలయాలలో వసతులు మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు చేపడతామని, సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠకులు కోరిన మేరకు పుస్తకాలు సమకూర్చడానికి ప్రభుత్వం అనుమతించిందని, ఆన్ డిమాండ్ రిజిస్టర్ వివరాలు ఎప్పటికప్పుడు కార్యాలయానికి పంపాలని చెప్పారు. జిల్లాలో 23 శాఖ గ్రంథాలయాలు, ఒక గ్రేడ్ 1 లైబ్రరీ, కేంద్ర గ్రంథాలయం సమర్థవంతంగా పనిచేస్తున్నాయని అన్నారు. 30 పౌర పఠన మందిరాలను ప్రారంబించామని, మరో 30 నెలకొల్పడానికి చర్యలు ప్రారంబించారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథపాలకులు ప్రతావ్,సత్యనారాయణ, యాదయ్య, రాజు, శ్వేత, మమత, ప్రసన్న, బాలయ్య, పద్మ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**శుభ తెలంగాణ :**వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నులిపురుగుల నివారణ కార్యక్రమం లో భాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు పల్లెదవకాన వారి వైద్య బృందం చే ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అందజేయడం జరిగింది. పిల్లలకు కడుపులో నులిపురుగులు ఉండటం వలన ఆకలి మందగించడం ,కడుపులో నొప్పి తదితర ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్నిప్రభుత్వం చేపట్టిందని వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఏఎన్ఎంలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ బాధితులకు అండగా ఆగష్టు-6న అవగాహన సభ

**బీజేపి మనువాద పాలనలో దేశవ్యాప్త మత ఘర్షణలు సిగ్గు సిగ్గు అని నినదిస్తూ జేఆర్ఎస్, టివిఐవి ఆధ్వర్యంలో జరిగిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం.**

**పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు.**



**శుభ తెలంగాణ :** స్త్రీల నగ్న ఊరేగింపుకు, సామూహిక అత్యాచారాలకు, హింసలకు, హత్యలకు గురి కాబడిన మణిపూర్ ఆదివాసి గిరిజన బాధిత ప్రజలకు అండగా ఆగష్టు-6 న జరిగే అవగాహన సభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం రోజు బాలాజీనగర్ బస్టాండ్ సెంటర్, డాక్టర్ అంబేద్కర్-బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల దగ్గర కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ వికలాంగుల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మబ్బు బాలు, జంబూద్వీప రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 24 వ డివిజన్ కార్పొరేటర్ గొడుగు వేణు, సిపిఐ దర్శనం యాదగిరి, ఏఐటీయూసీ అంబాల ఎల్లయ్య, బీఎస్పీ బిర్రు యాకస్వామి, డిఎస్ఎస్ ఎర్రగుంట్ల వెంకటేశ్వర్లు, పద్మరాజ్ ముదిరాజ్, బీసి సంఘం దున్నపోతుల వడ్డెర నర్సన్న, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు ఎం.డి పాషామియా, బీఆర్ఎస్ మీడియా ప్రతినిధి హైమద్ ఖాన్, టిఎన్ఎస్ఎస్ మహ్మద్ జావేద్, సావిత్రి బాయ్ పూలే మహిళాసంఘం అల్లూరి సావిత్రి, పీకెఎం డి.జాన్, ఇఫ్టూ షేక్ షావలి, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ప్రకాష్, కాంగ్రెస్ కొత్తకొండ వేణు మరియు తదితర రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. 32 ఏళ్ళ చుండూరు అమానుష నరమేధాన్ని గుర్తు చేసుకొంటూ ఆగష్టు-6, ఆదివారం రోజు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల స్థానిక బాలాజీనగర్, పానుగంటి బాబు కమిటీ హాలులో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే సభను జయప్రదం చేయాలని నిర్వాహకులు ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు. బీజేపీ ప్రదాని నరేంద్రమోదీ మనువాద పాలకులు దేశవ్యాప్తంగా పనిగట్టుకొని మత ఘర్షణలు, విద్వేషపూరితమైన చర్యలకు పాల్పడడం సిగ్గుచేటయిన విషయం అని ఎండగట్టారు. సోమవారం రోజు అర్ధరాత్రి హరియాణా గురుగ్రామ్ లో జరిగిన మత ఘర్షణలను ఖండించారు. భారత రాజ్యాంగాన్ని, పౌర-ప్రజాస్వామిక హక్కులను పరిరక్షించుకునే దిశగా పాలకులు ఆదేశక సూత్రాలను అనుసరించి ప్రజారంజకంగా నడుచుకోవాలని హితువు చెప్పారు. లేనియెడల ప్రజలే బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదింపే రోజులు దగ్గలోనే ఉన్నాయని హెచ్చరించారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రజాక్



**శుభ తెలంగాణ :**మద్దిరాల మండలం లోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నల్లని శ్రీనువాస్ మాతృమూర్తి చల్లమ్మ మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబనికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎస్ ఏ రజాక్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కుందురు విష్ణు వర్ధన్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్
దుగ్యాల రవీందర్ రావు మరియు వివిధ గ్రామల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు రైతుబంధు కోఆర్డినేటర్లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య సంతాప సభ పోస్టర్ ఆవిష్కరణ

- రామచంద్రయ్య సంతాప సభకు తరలిరండి
- మోకాళ్ళ మురళీకృష్ణ



**శుభ తెలంగాణ :**.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ జిల్లా నాయకులు దేశెట్టి రామచంద్రయ్య సంతాప సభను ఆగస్టు 6న మహబూబాబాద్ లో జరుగనున్నదని, దీనికి పార్టీ శ్రేణులు తరలి రావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం బయ్యారం పార్టీ కార్యాలయంలో రామచంద్రయ్య సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పీడిత తాడిత ప్రజల కోసం విరామం ఎరగకుండా పోరాడిన నాయకుడిగా రామచంద్రయ్య గుర్తింపు పొందాడని, అనారోగ్యంతో మరణించిన ఆయన ఆశయాలను, వదిలి వెళ్ళిన కర్తవ్యాలను పరిపూర్తి చేయడానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు ముందుకు రావాలని ఆయన కోరారు. రైతుకూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై , పోడుభూముల సాధన,పేదల ఇండ్ల స్థలాలు తదితర సమస్యలపై రామచంద్రయ్య పోరాటం చేశాడని,నిర్భందాన్ని ఆటుపోట్లను ఎదుర్కొని చివరి శ్వాస దాకా విప్లవ కార్యకర్తగా కొనసాగాడని ఆయన అన్నారు. ఈసంతాప సభలో పార్టీ కేంద్ర రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని,పార్టీ శ్రేణులు ప్రజాస్వామిక వాదులు ఈసహలో పాల్గొని రామచంద్రయ్యకు నివాళు లర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ,%ూాఔ% జిల్లా కార్యదర్శి ఊకె పద్మ,రాష్ట్ర నాయకురాలు జడ ఐలమ్మ, జిల్లా నాయకురాలు అరెం కోటమ్మ,మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు..

## నడిగడ్డ తాండ బస్తీ దవాఖానలో నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ



**శుభ తెలంగాణ** :మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో జాతీయ నులిపురుగుల నిర్వహణ దినోత్సవం పురస్కరించుకొని నడిగడ్డ తాండలో బస్తీ దవా ఖానలో మెడికల్ ఆఫీసర్ నీలిమా తో ఆశ వర్కర్ ఇ. వనిత పిల్లలను సమీకరించి ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులి పురుగు వల్ల వలన పిల్లలకు రక్తహీనత సరైన ఎదుగుదల ఉండదని, వీటిని నియంత్రించి ఆరోగ్య సమాజ నిర్మాణానికి పునాది వేయాలని అన్నారు. ఆల్బ%శీ% డోజల్ మాత్రాల వల్ల ఎటువంటి హాని ఉండదని, నులిపురుగులను అరికట్టడానికి ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు వారు ప్రతి ఒక్కరూ మాత్రలు వేసుకోవాలనే సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ఉండాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ ఈ వనిత, దేవనూరి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్, సుధీర్ రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం...




**ఎల్బీనగర్, ఆగస్టు 03 శుభ తెలంగాణ :**తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వంలో విలీనం చేసి దాదాపు 43 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులు హర్షధ్వానాలు తెలియజేశారు. గురువారం హయత్ నగర్ డిపో 1%ూ%2 నందు కేసీఆర్, కేటీఆర్, సుధీర్ రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. డిపో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సర్కారు చరిత్రాత్మక నిర్ణయం తీసుకొన్నదని, ఆర్టీసీని సర్కారులో విలీనం చేస్తున్నట్టు ప్రకటించి కార్మికులు, ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని సుధీర్ రెడ్డి ఆనందం వ్యక్తంచేశారు. ఒక్క నిర్ణయంతో సీఎం కేసీఆర్ కార్మికుల కన్నీళ్లను తుడిచేశారని పేర్కొన్నారు. సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపైనే ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,ముద్రబోయిన శ్రీనివాసరావు,జిట్టా రాజశేఖర్ రెడ్డి,సాగర్ రెడ్డి, భవాని ప్రవీణ్ కుమార్, డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, కటికరెడ్డి అరవింద్ రెడ్డి, చింతల రవికుమార్, మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్, నాయకులు భాస్కర్ సాగర్,గుడాల మల్లేష్,జగదీష్ యాదవ్ నాయకులు,ఆర్టీసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యతో విజ్ఞానాన్ని పొందొచ్చు ఎన్నో అద్భుతాలు సాధించవచ్చు ట్రస్ట్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్




**శుభ తెలంగాణ :**ప్రపంచంలో ఎన్ని డబ్బులు పెట్టినా కొనలేని వస్తువు అంటూ ఉంటే విద్య ఒకటేనని విద్యార్థిని, విద్యార్థులకు హితబోధ చేస్తూ ఈరోజు హైదర్ నగర్, వెంకటేశ్వర నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని ,విద్యార్థులకు 15000 వేల పుస్తకాలను ట్రస్ట్ సెక్రటరీ రవి కుమార్ యాదవ్ సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో ఒక మనిషి బతకడానికి నిత్యవసర వస్తువులు ఎంత ముఖ్యమో విద్య కూడా అంతే ముఖ్యమని తెలియజేశారు. ప్రపంచంలో పేరు పొందిన ప్రముఖులంతా ఆ రోజుల్లో ప్రభుత్వ పాఠశాలనే చదువుకొని దేశానికి ఎంతో సేవ చేసి ప్రపంచ చిత్రపటాలలో నిలిచారని కొనియాడుతూ మీరంతా కూడా మంచిగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని ఆశీర్వదిస్తూ మా యొక్క ట్రస్టు సేవలు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో, నవీన్ గౌడ్, నర్సింగ్ రావు, శేషయ్య , రామ్ రెడ్డి , చారి ,సీతారామరాజు, అరుణ్ కుమార్, వేణుగోపాల్ యాదవ్, గోపాల్ రావు ,రాజారెడ్డి ,సునీల్ రెడ్డి, శ్రీనివాస్, భూషణం, లక్ష్మారెడ్డి, బాలు యాదవ్, శ్రీధర్ పటేల్ , రేపాన్ రాజు, తిమ్మయ్య, ముత్యాలు, కళ్యాణ్, కృష్ణా, వీరు యాదవ్ ,బాలాజీ, విజయ్ ,నరేష్, బంటి, నర్సింగ్, బాలయ్య, బాలాజీ, సైదమ్మ, రేణుక మొదలగు వారు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సీఎంకేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బి ఆర్ఎస్ నాయకులు



**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గురువారం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బస్వారాజ్ పటేల్, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్ , ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్,ప్రధాన కార్యదర్శి శంకర్, జడ్పిటిసి మల్లికార్జున పాటిల్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్ధన పటేల్, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్, వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, సర్పంచల పోరం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మణిపూర్ లో మహిళలపై జరిగిన సంఘటనకు చర్చ్ పాస్టర్స్ సంఘీభావం

**శుభ తెలంగాణ :**వలిగొండ మండల కేంద్రంలో వలిగొండ మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మణిపూర్ రాష్ట్రంలో హిందూ మతోన్మాదులు మహిళలపై జరిపిన దాడులకు నిరసనగా రాష్ట్ర శాంతి భద్రతల కొరకు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా వారం రోజున భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ నూతి రమేష్ రాజు, బోల్లా శ్రీనివాసు,సిపిఎం పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు బాలరాజు,మద్దేల రాజయ్య. సిరిపంగి స్వామి మాట్లాడుతూ దేశంలోని బిజెపి పరిపాలనలో నిరంకుశ పాలన కొనసాగుతుందని బిజెపి ప్రభుత్వం లో అనేక దాడులు హింసలు కొనసాగుతున్నాయని ఇలాంటి సంఘటనలు జరగకుండా దేశాన్ని పరిపాలించే నాయకులు కట్టుదిట్టమైన చర్య లు ఏర్పాటు చేయాలని అప్పుడే దేశ ప్రజలు సురక్షితంగా ఉంటారని అన్నారు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ రవీందర్ బాలరాజు విమల్ కుమార్, సైమాన్, భీనేష్ పౌల్ ,పరిశుద్ధ రావు ఆనందరావు లాజరస్ మరియు క్రైస్తవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## టేక్మాల్ మండల వ్యాప్తంగా ఊరూరా కేసీఆర్ కు పాలాభిషేకం



**శుభ తెలంగాణ :ఆగస్టు 4 (టేక్మాల్ ప్రతినిధి జైపాల్)** మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో స్థానిక జయశంకర్ సార్ విగ్రహం దగ్గర కెసిఆర్ ఫోటో పెట్టి పాలాభిషేకం చేశారు టెక్మాల మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్ధయ్య టేక్మాల్ సర్పంచ్ సుప్రజ భాస్కర్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అవినాష్ మరియు సలీం తదితరులు కెసిఆర్ ఫోటోకు పాదాభిషేకం చేశారు కుసంగీ గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల రుణమాఫీ ని వెంటనే నేటి నుండి అమలు చెయ్యాలని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారులను ఆదేశించరు ఈ సందర్భంగా వారీ నిర్ణయాన్ని హర్షస్తూ కుసంగీ గ్రామంలో రైతులు సమక్షంలో కేసీఆర్ గారి చిత్ర పటానికి పాలబిషేకం చేశారు ఇందులో కుసంగీ గ్రామ సర్పంచ్ సయ్యద్ అబేదా బేగం మరియు మెదక్ డిస్టిక్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్ జోగిపేట్ మార్కెట్ కమిటీ కమిటీ వైస్ చైర్మన్ విక్రమ్ గౌడ్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సత్య గౌడ్ ఎంపిటిసి లచ్చమ్మ అంజయ్య టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు డాకురి లక్ష్మయ్య డ్వాక్రా మహిళలు కుసంగీ గ్రామ ఉప సర్పంచ్ ప్రేమీల మల్లేశం వివిధ వార్డు మెంబర్లు మరియు మాజీ సర్పంచ్ మొగిలి రెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లయ్య వీర రెడ్డి ఎల్ల గౌడ్ రాం రెడ్డి మహిపాల్ హరికృష్ణ మహేష్ రాజు దేశ్ నేత కేసిఆర్ దేశ్ నేత కేసీఆర్ గ్రామస్తులు జై కొట్టారు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com